క్లుప్తంగా

వైఎస్ విమలారెడ్డికి ఘన సన్మానం



వైఎస్ విమలారెడ్డిని సత్కరిస్తున్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, పెరికే వరప్రసాద రావు, డీబీఆర్‌కే చౌదరి, పాస్టర్ జీవన్ అబ్రహం

దెందులూరు: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి సోదరి వైఎస్ విమలా రెడ్డిని గురువారం ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి సత్కరించారు. ఏలూరులో నిర్వహించిన పాస్టర్స్ మీట్‌లో ఆయన విమలారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు డీబీఆర్‌కే చౌదరి, పొలిమేర హరి కృష్ణ, పాస్టర్ జీవన్ అబ్రహం ఉన్నారు.

హోమ్ ఓటింగ్‌పై ప్రత్యేక బృందాలకు శిక్షణ



సమావేశంలో మాట్లాడుతున్న రిటర్నింగ్ అధికారి, జేసీ లావణ్యవేణి

దెందులూరు: హోమ్ ఓటింగ్‌కు సంబంధించి ఆరు బృందాల ఉద్యోగులకు శిక్షణ పూర్తి చేశామని దెందులూరు రిటర్నింగ్ అధికారి, జేసీ బీ లావణ్యవేణి అన్నారు. గురువారం దెందులూరు తహసీల్దార్ కార్యాలయంలో హోమ్ ఓటింగ్‌పై అవగాహన సమావేశం నిర్వహించారు. సమావేశంలో లావణ్యవేణి మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలకు రాలేనివారి దరఖాస్తు అనుగుణంగా ఆరు బృందాలు వారి ఇళ్లకు వెళ్లి పోస్టల్ బ్యాలెట్ ఈ నెల 3నుంచి పంపిణీ చేస్తామన్నారు. దెందులూరు ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఫెసిలీ సెంటర్, సీఆర్ఆర్ మహిళా కళాశాల పీజీ బ్లాక్ వట్లూరులో ఈ నెల 4, 5తేదీల్లో ఏర్పాటు చేస్తామన్నారు. తహసీల్దార్ జీ.జితేంద్ర, డిప్యూటీ తహసీల్దార్ ప్రసాద్, కృష్ణస్వామి ఉన్నారు.

ఇంటివద్ద ఓటు వేసే వారికి ఏర్పాట్లు

ఉంగుటూరు: ఉంగుటూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో హోమ్ ఓటింగుకు దరకాస్తు చేసుకున్న 223 మంది తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు 8 బృందాలను ఏర్పాటు చేసినట్లు రిటర్నింగు అధికారి ఎస్‌కె ఖాజావలి తెలిపారు. మొదటి విడతలో మే 3 నుంచి 5వతేదీ వరకు అర్జీ అందించిన వారి ఇంటివద్దకు వెళ్లి ఓటు వేసుకునే సౌకర్యం కల్పిస్తారన్నారు. మిగిలిన వారికి 8, 9 తేదీల్లో హోం ఓటింగు కల్పిస్తామన్నారు.

ఎంపీ అభ్యర్థి సునీల్ విజయం కోరుతూ ప్రార్థనలు



ఏలూరు ఎంపీ అభ్యర్థి సునీల్‌కుమార్ విజయం కోసం ప్రార్థనలు చేస్తున్న ముప్పవరం సాల్వేషన్ ఆర్మీ కోర్ ఆఫీసర్

దెందులూరు: వైఎస్సార్‌సీపీ ఏలూరు ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్‌తో పాటు వైఎస్సార్‌సీపీ అభ్యర్థులందరూ విజయం సాధించాలని దెందులూరు మండలం ముప్పవరం సాల్వేషన్ ఆర్మీ కోర్ ఆఫీసర్, సంఘస్తులు ప్రార్థనలు నిర్వహించారు. గురువారం ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ నివాసంలో ఆయనను సంఘస్తులు మర్యాద పూర్వకంగా కలిసి అనంతరం ప్రార్థన చేశారు.

మాలల ద్రోహి చంద్రబాబు

గణపవరం: ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ పేరుతో అన్నదమ్ముల్లా ఉండే మాల,మాదిగల మధ్య చిచ్చుపెట్టిన టీడీపీ అధినేత చంద్రబాబును ఈ ఎన్నికల్లో ఘోరంగా ఓడించి, రాజకీయాల నుంచి శాశ్వతంగా సాగనంపుదామని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చీకటిమిల్లి మంగరాజు పిలుపునిచ్చారు. వైఎస్సార్‌సీపీకి మద్దతుగా ఆయన మాలమహానాడు నాయకు లతో కలిసి గురువారం గణపవరంలో ప్రచా రం నిర్వహించారు. మాలమహానాడు నాయకులు సునీల్, బాలకృష్ణ, గోపి తదితరులు ఉన్నారు.

రైల్వే గేటును ఢీకొన్న లారీ

ఉంగుటూరు: ఉంగుటూరు రైల్వే గేటును ఊక లోడు లారీ ఢీకొట్టడంతో గురువారం ట్రాఫిక్ నిలిచిపోయింది. ఈ కారణంగా సూపర్‌ఫాస్టు ఎక్స్‌ప్రెస్, గూడ్సు రైలు కొద్ది సేపు నిలిచిపోయాయి. రోడ్డుపై ట్రాఫిక్ నిలిచింది. రైల్వే సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన తాత్కాలిక గేటు ఏర్పాటుచేసి రైళ్లను క్రమబద్ధీకరించారు. అనంతరం గేటు మరమ్మతులు పూర్తి చేశారు.

మానవత సహాయం

భీమడోలు: మండల మానవత సభ్యులు గురువారం భీమడోలు, పూళ్ల గ్రామాల్లో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. భీమడోలు వెలమపేటలోని అంగన్‌వాడీ కేంద్రానికి ఐరన్ రాక్ అందజేసారు. భీమడోలు ఇందిరా కాలనీలోని నేతల రమణకు, పూళ్లలోని 3 పేద కుటుంబాలకు నిత్యావసరాలు, నూతన వస్త్రాలను వారికి అందించారు. పూళ్లలో మెద డు సంబంధిత వ్యాధితో బాధపడుతున్న మంతిరెడ్డి తేజస్విని కుటుంబానికి రూ.5వేల నగదును అందించారు. గుల్ల నూకరాజు, తుమ్మగుంట రంగ, పంచకర్ల సత్యనారాయణ ఉన్నారు.



పెదవేగిలో బౌద్ధ ధ్యాన ప్రదేశం

చారిత్రక ప్రాభవం



కొల్లేరుకు పూర్వ వైభవం

- దెందులూరు నియోజకవర్గానికి రాజకీయ ప్రాధాన్యత
- వ్యవసాయం, ఆక్వా సాగే ఆధారం
- వైఎస్సార్‌సీపీ పాలనలో గణనీయంగా అభివృద్ధి
- తూర్పు చాళుక్యుల రాజధాని పెదవేగి

దెందులూరు/పెదవేగి : క్రీ.శ. 506 నాటి శాసనంలో దెందులూరు గ్రామం పేరు ప్రస్తావన ఉంది. తెన్దుళూర అన్న పేరు క్రమంగా దెందులూరుగా మారింది. 1955 సంవత్సరం నుంచి ఈ నియోజకవర్గానికి ఎన్నికలు నిర్వహించారు. దెందులూరు నియోజకవర్గం జిల్లా కేంద్రానికి 7 కిలోమీటర్ల దూరంలో ఉంది. పూర్తిగా వ్యవసాయాధారిత ప్రాంతం. నియోజకవర్గంలో దెందులూరు, పెదవేగి, పెదపాడు, ఏలూరు రూరల్ మండలాలున్నాయి. నియోజకవర్గ విస్తీర్ణం 2,15,000 ఎకరాలు. తూర్పున ఉంగుటూరు నియోజకవర్గం, పడమర గన్నవరం, ఉత్తరం చింతలపూడి, దక్షిణం కైకలూరు నియోజకవర్గాలున్నాయి. ప్రస్తుత పెదవేగి ఒకనాటి వేంగి సామ్రాజ్య రాజధాని. తూర్పు చాళుక్యులు తీరాంధ్ర ప్రాంతాన్ని 11వ శతాబ్దం వరకూ పాలించి వేంగి చాళుక్యులుగా ప్రసిద్ధి చెందారు. ఆనాటి చారిత్రక ఆనవాళ్లు, అవశేషాలు, బౌద్ధారామాలు నేటికీ ఉన్నాయి. 2019లో వైఎస్సార్‌సీపీ తరపున గెలుపొందిన కొఠారు అబ్బయ్య చౌదరి నాయకత్వంలో నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందింది. స్వర్ణ దెందులూరు లక్ష్యంగా ఆయన కృషి చేస్తున్నారు.



దెందులూరులో జగనన్న కాలనీలో గృహాలు

ప్రధాన వనరులు

దెందులూరు నియోజకవర్గం ప్రధానంగా వ్యవసాయ ఆధారిత ప్రాంతం. నియోజకవర్గంలో 2 లక్షల ఎకరాల్లో పంటలు సాగవుతాయి. ఆయిల్‌పామ్, వరి, కొబ్బరి, కోకో, అరటి, మొక్కజొన్న ముఖ్య పంటలు. చేపల చెరువులు 35,012 ఎకరాల్లో, రొయ్యల చెరువులు 15,004 ఎకరాల్లో ఆక్వా సాగు విస్తరించింది.

అభివృద్ధి పనులు	
సచివాలయాలు	80
రైతుభరోసా	81
హెల్త్ సెంటర్ల భవనాలు	66
నియోజకవర్గంలో అంగన్‌వాడీ భవనాలు	12
గ్రామ పంచాయతీలు	85

పర్యాటకం

ప్రపంచ ప్రసిద్ధిగాంచిన కొల్లేరు సరస్సు దెందులూరు నియోజకవర్గం ఏలూరు రూరల్ మండలంలో విస్తరించి ఉంది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత పర్యాటకులు పక్షులను వీక్షించేందుకు నూతనంగా రిస్టార్స్, బర్డ్స్ స్టాండ్స్‌ను ఏర్పాటు చేశారు. కొల్లేరులో చేపల వేట ప్రసిద్ధి. సహజమైన నీటి ద్వారా ఈ చేపలు పెరుగుతాయి. మహాశివరాత్రి పర్వదినాన పెదవేగి మండలంలో విజయరాయి సమీపంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం బలివే రామలింగేశ్వర స్వామిని దర్శించుకునేందుకు, రాట్నాలకుంట వద్ద కొలువైన రాట్నాలమ్మను దర్శించుకునేందుకు ప్రతిరోజూ భక్తులు తరలివస్తారు.

వైద్య సేవలు

దెందులూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు పదోన్నతి, ఆధునికీకరణకు రూ.2.75 కోట్లు వెచ్చించారు. ఆధునిక వైద్యపరికరాలు, వైద్య సేవలు అందుబాటులోకి తీసుకువచ్చారు. వైద్యుల సంఖ్యను పెంచారు. గణనీయంగా వైద్యశాలలకు వచ్చే రోగుల సంఖ్య పెరిగింది. 35 పడకల ఆసుపత్రిగా మారింది.



దెందులూరులోని ఆర్‌బీకే

ఓటర్ల వివరాలు

జనాభా	పురుషులు	మహిళలు
3,10,000	1,08,915	1,15,089
ఓటర్లు 2,24,013	థర్డ్ జెండర్ 9	



ప్రజాపాలనలో సంక్షేమ ఫలాలు

పథకం	లబ్ధిదారులు	రూ.కోట్లలో
వైఎస్సార్ పెన్షన్ కానుక	38,360	351.19
జగనన్న అమ్మ ఒడి	25,447	137.31
వైఎస్సార్ చేయూత	16,665	75.48
వైఎస్సార్ ఆసరా	55,767	134.94
వైఎస్సార్ సున్నా వడ్డీ	27,609	39.64
వైఎస్సార్ రైతు భరోసా	33,207	120.84
వైఎస్సార్ సున్నా వడ్డీ (ఏఏ)	5,885	5.02
వైఎస్సార్ కాపు నేస్తం	2,026	10.99
ఉచిత పంటల బీమా	4,224	74.61
జగనన్న విద్యాదీవెన	8,290	26.98
జగనన్న వసతి దీవెన	5,775	13.22
వైఎస్సార్ ఈబీసీ నేస్తం	2,140	3.66
వైఎస్సార్ బీమా	243	3.37
రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ	5,323	4.93
వైఎస్సార్ వాహనమిత్ర	2,508	3.30
సున్నా వడ్డీ పంట రుణాలు	5,885	5.02
రైతులకు ట్రాక్టర్ల పంపిణీ	62	1.74
వైఎస్సార్ జలకళ	345	5.62
జగనన్న చేదోడు	2,423	3.92
వైఎస్సార్ ఆరోగ్యశ్రీ	22,501	43.66
జగనన్న విదేశీ విద్యాదీవెన	61	3.10
సీఎంఆర్‌ఎఫ్	701	4.43
ఎంఎస్ఎంఈ రిస్టార్	8	22.73 లక్షలు
సీఎంఆర్‌ఎఫ్		1.56 లక్షలు
వైఎస్సార్ నేతన్ననేస్తం	9	2.16 లక్షలు
ఇంప్లిమెంట్స్	196	72.99 లక్షలు
హార్వెస్టర్లు	6	52.80 లక్షలు
వైఎస్సార్ లా నేస్తం	11	3.30 లక్షలు
వైఎస్సార్ కల్యాణమస్తు, షాదీతోఫా	98	77.75 లక్షలు
అర్చకులు, ఇమామ్, పాస్టర్లు	278	15.60 లక్షలు
పరోక్ష లబ్ధి వివరాలు		
జగనన్న తోడు	3,714	6.07
వైఎస్సార్ సంపూర్ణ పోషణ	15,238	19.13
జగనన్న గోరు ముద్ద	40,786	1.88
జగనన్న విద్యా కానుక	34,390	4.68
జగనన్న గృహ నిర్మాణం	17,375	164.77

మంచి చేయడమే సీఎం జగన్‌కు తెలుసు

- ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు
- ఉత్సాహంగా సాగిన ఎమ్మెల్యే వాసుబాబు ప్రచారం



నిడమర్రులో వాసుబాబుకు హారతులతో స్వాగతం పలుకుతున్న మహిళలు

నిడమర్రు: ప్రజలకు మంచి చేయడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి తెలుసని, చంద్రబాబు, పవన్‌లా అధికారం కోసం అమలు కాని హామీలు ఇవ్వడం తెలీదని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. గురువారం నిడమర్రు మండలంలో పలు గ్రామాల్లో గురువారం వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొలుతగా ఎన్నికల ప్రచారాన్ని నిడమర్రులోని టీటీడీ బోర్డు సభ్యులు గాదిరాజు వెంకటసుబ్బరాజు పెట్రోల్ బంక్ వద్ద నుంచి ఉదయం 8.30 గంటలకు ఎమ్మెల్యే వాసుబాబు ప్రారంభించి మధ్యాహ్నం ఇందిరమ్మ కాలనీ వరకూ సాగింది. మరలా సాయంత్ర 4.30 గంటలకు తోకలపల్లిలో ప్రారంభించిన ప్రచారం బైనేపల్లి, ఆముదాలపల్లి, పత్తేపురం, దేవరగోపవరం మీదుగా రాత్రి 9 గంటల వరకూ పెదనింద్రకొలను వరకూ కొనసాగింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు మాట్లాడుతూ జగన్ భూములు ఇచ్చే వాడే కాని లాక్కునే వాడు కాదనే విషయం ప్రజలు గమనించాలన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై చంద్రబాబు అండ్‌కో దృష్ప్రచారం చేస్తున్నారన్నారు. ఈ ప్రచారంలో అడుగడుగునా మహిళలు పెద్ద ఎత్తున హాజరై వాసుబాబుకు హారతులతో ఘన స్వాగతం పలికారు. టీటీడీ బోర్డు సభ్యుడు గాదిరాజు వెంకట సుబ్బరాజు స్టేట్ బీసీ సెల్ కార్యదర్శి నౌడు వెంకట రమణ, జెడ్పీటీసీ కోడే కాశి, ఎంపీపీ ధనుకొండ ఆదిలక్ష్మి, మండల కన్వీనర్ సంకు సత్యకుమార్ , ఆయా గ్రామాల సర్పంచ్, ఎంపీటీసీలు తదితరులున్నారు.

సంక్షేమ పాలనకు అండగా నిలవండి

గణపవరం: ఐదేళ్లుగా ఎన్నికల హామీలను తుచ తప్పకుండా అమలుచేసి, పేదలకు ఆర్థిక భరోసా కల్పించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు ప్రజలంతా అండగా నిలవాలని, గణపవరం మండలం వైఎస్సార్‌సీపీ బాధ్యుడు, ఎమ్మెల్యే సోదరుడు పుప్పాల చినబాబు అన్నారు. గురువారం గణపవరం తోటలో ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబుకు మద్దతుగా పార్టీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే వాసుబాబును మరోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సర్పంచ్ మూర అలంకారం, గణపవరం ఎంపీపీ అర్థవరం రాము, జెడ్పీటీసీ దేవారపు సోమలక్ష్మి, మండల కన్వీనర్ దండు రాము, ఎంపీటీసీ సలాది రత్న కుమారి, దండు రవి, బత్తి సీతామహాలక్ష్మి, సొసైటీ అధ్యక్షుడు కొనిశెట్టి రమేష్, కాకర్ల శ్రీను, రొంగల శ్రీను, పసుపులేటి నాగేశ్వర రావు, తంగెళ్ల వీరాస్వామి, మూర భాస్కర రావు, ఉండి అంతర్వేది, కూసంపూడి రామ కృష్ణ, రుద్రరాజు సుబ్బరాజు, సరిపల్లె చిన్నా, అవంతి సత్తిబాబు పాల్గొన్నారు.

గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం

భీమడోలు: చంద్రబాబు విడుదల చేసిన మేనిఫెస్టోను కూటమిలోని బీజేపీ ఛీ కొడుతోందని భీమడోలు జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ అన్నారు. భీమడోలు, పెదలింగంపాడు, కురెళ్లగూడెం, పూళ్లలో గురువారం వైఎస్సార్‌సీపీ మహిళా ప్రజాప్రతినిధులు కార్మికుల వద్దకు వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. భీమడోలు సర్పంచ్ పాము సునీత ఆధ్వర్యంలో జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ, ఏఎంసీ చైర్మన్ ఇంజేటి నీలిమ పాల్గొన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి పుప్పాల వాసుబాబు, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌ను ఆశీర్వదించాలని కోరారు. పూళ్ల సర్పంచ్ దాయం సుజాత. మండలయూత్ కార్యదర్శి జీవీ రాజు, మహిళలు పాల్గొన్నారు.

మంచికి, చెడుకి మధ్య యుద్ధం



భోగాపురంలో ఫ్లకార్డు తయారుచేసి అబ్బయ్యచౌదరికి చూపుతున్న చిన్నారి

పెదవేగి : నేడు జరిగేది మంచికి చెడుకి మధ్య జరిగే యుద్ధమని ఒక పక్క 94 కేసులున్న దుర్మార్గుడు.. మరో పక్క చదువుకున్న విద్యావంతుడు మీ బిడ్డ ఎవరు కావాలో మీరే ఆలోచించుకోండి అంటూ వైఎస్సార్‌సీపీ దెందులూరు నియోజకవర్గ అభ్యర్థి కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా పెదవేగి మండలం భోగాపురం, అమ్మపాలెం, పినకడిమి, కొప్పాకలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎంపీపీ తాతా రమ్య, జెడ్పీ వైస్ చైర్మన్ పెనుమాల విజయ్‌బాబు, దెందులూరు జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం, కొప్పాక సొసైటీ అధ్యక్షుడు చళ్లగొళ్ళ భూస్వామి, భోగాపురం సర్పంచ్ దిమ్మిటి నాగమల్లేశ్వరి, అమ్మపాలెం సర్పంచ్ దేవరపల్లి యేసుమరియమ్మరాజు, ఎంపీటీసీ యర్రా అనురాధ కోటేశ్వరరావు, పినకడిమి సర్పంచ్ పలగాని సునీత శ్రీనివాస్, ఎంపీటీసీ గెడ్డం సుజాత పాల్గొన్నారు

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలి

దెందులూరు : వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి సోదరీమణులు వెంకటలక్ష్మి, శ్రీవల్లి గురువారం పోతునూరులో ప్రచారం చేశారు. విజయవాడ ఆలయ ట్రస్టు బోర్డు డైరెక్టర్ తొత్తడి వేదకుమారి, ఎంపీపీ బొమ్మనబోయిన సుమలత, సర్పంచ్ బోదుల స్వరూప్, డీఎస్‌వీడీ ప్రసాద్(బజ్జి), రమాదేవి,పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు సున్నా ఆశీర్వాదం, ఐటీ విభాగం జిల్లా అధ్యక్షుడు గూడపాటి శ్రీనివాస పవన్‌కుమార్, డీపీఆర్‌కే చౌదరి, ఎంపీటీసీ సున్నా నరేష్, పార్టీ మండల ఉపాధ్యక్షుడు తలారి రామకృష్ణ,పార్టీ జిల్లా కార్యదర్శి సున్నా సుధీర్, వాసే డొమినిక్, రమేష్, బత్రాజు సత్యనారాయణ, లింగాల రవి, బుద్ధా అర్జున, బీశెట్టి నూకరాజు పాల్గొన్నారు.

సంక్షేమ పాలన కోసం వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలపాలి



పెదపాడు శివారు గండిచెరువు గట్టు వద్ద ఫ్యాను గుర్తుపై ఓటేయాలని ఓట్లు అభ్యర్థిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ

పెదపాడు: సంక్షేమ పథకాలు అమలు కావాలంటే ఫ్యాను గుర్తుపై ఓటు వేయాలని జెడ్పీ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ఓటర్లను అభ్యర్థించారు. పెదపాడు శివారు గండిచెరువు గట్టులో ఇంటింటా తిరుగుతూ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్‌కు ఓట్లు వేసి గెలిపించాలని కోరుతూ ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షుడు, ఏలూరు నియోజకవర్గ పరిశీలకుడు ఘంటా ప్రసాదరావు, గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ అక్కినేని గోపీ చంద్ర దుర్గా ప్రసాద్, పెదపాడు సొసైటీ అధ్యక్షుడు అక్కినేని రాజశేఖర్, పెదపాడు మండల వైస్ ఎంపీపీ రెడ్డి స్వర్ణకుమారి, ఎంపీటీసీ కర్రె మరియమ్మ, రెడ్డి సతీష్ , పెద్దింటి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు అండగా నిలుస్తా

పెదవేగి : రోడ్డు ప్రమాదాల్లో గాయపడి అనారోగ్యంతో సతమతమవుతున్నవారికి అన్ని విధాలుగా అండగా నిలుస్తానని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. పెదవేగి మండలం భోగాపురంలో అనారోగ్యంతో బాధపడుతున్న అబ్బదాసు సుబ్బారావును అబ్బయ్యచౌదరి పరామర్శించి, ప్రభుత్వం ద్వారా అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. అదే గ్రామానికి చెందిన రాజవరపు చిన వెంకటేశ్వరరావు ప్రమాదవశాత్తు కాలు విరిగి తీవ్ర అస్వస్థతకు గురవడంతో అబ్బయ్యచౌదరి అండగా నిలిచి ఆదుకుంటానని భరోసా ఇచ్చారు.ఎంపీపీ తాతా రమ్య, సొసైటీ అధ్యక్షులు చళ్లగొళ్ళ భూస్వామి, పర్వతనేని నాగయ్య, దిమ్మిటి రమేష్, మరీదు బాలస్వామి, పర్వతనేని కృష్ణారావు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల ఘన విజయానికి కృషి



దెందులూరు వైఎస్సార్‌సీపీ పార్టీ కార్యాలయం వద్ద మాట్లాడుతున్న ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్

దెందులూరు: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కొఠారు అబ్బయ్య చౌదరి, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ భారీ విజయానికి అందరూ ఐక్యంగా కృషి చేద్దామని ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్ పిలుపునిచ్చారు. గురువారం దెందులూరులో గ్రామ వైఎస్సార్‌సీపీ కార్యాలయానికి ఆయన విచ్చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు కామిరెడ్డి నాని, జిల్లా కమిటీ సభ్యుడు పోకల రాంబాబు, విజయవాడ కనక దుర్గమ్మ ఆలయ ట్రస్టు బోర్డు డైరెక్టర్ తొత్తడి వేదకుమారి, కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ కొలుసు గణపతిరావు, ఎంపీటీసీ తాళ్ళూరి నాగరాజు, ఏఎంసీ డైరెక్టర్ పులిపాటి శ్యామలాదేవి, మండల యువజన విభాగం అధ్యక్షుడు గొరిపర్తి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి పిళ్లెం శ్యాంతం, నాయకులు తొత్తడి కృష్ణ, రంగారావు, గుంపుల ఇస్రాయేలు, బళ్ళ విజయ్‌కుమార్ ఉన్నారు.

దోసపాడులో 10 మంది వలంటీర్ల రాజీనామా

దెందులూరు: దెందులూరు మండలం దోసపాడు గ్రామ సచివాలయంలో 10 మంది వలంటీర్లు గురువారం రాజీనామా చేశారు. ఎంపీడీఓ పీ.శ్రీలతకు తమ రాజీనామా పత్రాలు అందజేస్తామని వారన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు కామిరెడ్డి నాని, ఎంపీటీసీ పెద్దిశెట్టి రోహిణి, నాయకులు సురేష్, మారయ్యను వారు మర్యాదపూర్వకంగా కలిశారు.